415) సాళంగనాట

ప॥ ఈతడే యీతడే నుండి యెంత యెంచిచూచి । చేతనే వరాలిచ్చీ శేషాచలేశుడు ॥

చ॥ విశ్వరూపపుబ్రహ్మము విరాట్టయినబ్రహ్మము । ఐశ్వర్యస్వరా ట్టాసామ్రాట్టయినబ్రహ్మము ।
శాశ్వతబ్రహ్మాండాలు శరీరమైనబ్రహ్మము । యీశ్వరుడై మహోరాట్టై యిందరిలో బ్రహ్మము ॥

చ॥ సూర్యునిలో తేజము సోమునిలో తేజము । శౌర్యపుటనలునిభాస్వత్తేజము ।
కార్యపుటవతారాల గనుగొనేతేజము । వీర్యపుటెజ్ఞభాగాలవిష్ణునామతేజము ॥

చ॥ పరపురుషమూర్తి ప్రకృతియైనమూర్తి । గరిమతో మహదహంకారమూరితి ।
ధర బంచతన్మాత్రలు తత్త్వము లైనమూరితి । గరుడానంత సేవేశకర్తయైనమూరితి ॥

చ॥ భాగవతపుదైవము భారతములో దైవము । సాగినపురాణవేదశాస్త్రదైవము ।
పోగులైన బ్రహ్మలను బొడ్డున గన్నదైవము । శ్రీగలిగి భూపతైన శ్రీవేంకటదైవము ॥